




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 6 జూలై 2025


# బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

## :పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్ ప్రవీణ్య




మిగతా 5లో

# రామాయంపేట సాంఘిక సంక్షేమం



✦ డిగ్రీ కళాశాల,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలలను
: అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు.



మిగతా 5లో

# హత్య చేసిన వ్యక్తులను అరెస్టు చేసిన

## జోగిపేట సీఐ వట్పల్లి ఎస్సై

వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్ : ఆందోల్ నియోజకవర్గం వట్ పల్లి మండలం పల్వట్ల గ్రామానికి చెందిన మంగలి సాయిలు హత్య కేసును పోలీసులు చేధించారు.గత నెల 18న అదృశ్యమైన మంగలి సాయిలు అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు.ఆస్తి తగాదాలతో సొంత తమ్ముడు ఇద్దరు బావలు అల్లుడు కలిసి సాయిలు ను దారుణంగా కొట్టి చంపి నిర్మానుష ప్రాంతమైన తలెల్మ గట్టుపై గొయ్యి తీసి పాతిపెట్టారు.తన భర్త కనిపించడం లేదంటూ మృతుడి భార్య గత నెల 25న పిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేస్ గా నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేశారు.నిందితులు గ్రామంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సొంత తమ్ముడు మల్లేశం భావలు లింగయ్య సురేష్ అల్లుడు మహేష్ ను అదుపులోకి తీసుకొని పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికితీశారు.సాయిలు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు నిందితులైనా మల్లేశం లింగయ్య సురేష్ మహేష్ లను మీడియా ముందు ప్రవేశపెట్టి హత్యకు గల కారణాలను



వెల్లడించిన జోగిపేట సిఐ అనిల్ కుమార్ నిందితులు నలుగురిని రిమాండ్ తరలించారు.ఆస్తి తగాదాలే ఈ హత్యకు ప్రధాన కారణమని సిఐ అనిల్ కుమార్ వట్పల్లి ఎస్సై లవ కుమార్, అన్నారు.

# 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో

## రామాయంపేట అభివృద్ధి శూన్యం

● ఎమ్మెల్యే రోహిత్ రావు పై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాతారావు



మిగతా 4లో

# అన్ని రెసిడెన్షియల్ గురుకులాలల్లో విద్యా మౌలిక

## : సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టిత తనిఖీలు నిర్వహణ కలెక్టర్

● మెరుగైన సౌకర్యాలు కల్పనకు సర్వే రిపోర్ట్ ను ప్రభుత్వానికి నివేదిస్తాం
● కౌడిపల్లి మండలంలో విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 4లో

# ఆరుతడి పంటలు వేసుకోవాలి



రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట పట్టణం లోనివ్యవసాయ క్షేత్రం లో కంది పంట వేసే విధానాన్ని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట తర్వాత మళ్లీ వరి పంట వేయడం ద్వారా కాండం తోలుచు పురుగు అగ్గి తెగులు బ్యాక్టీరియా ఎండు తెగులు మరియు ఉల్లికోడు వంటి తెగుళ్లు మరియు పురుగులు సోకి వరి పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది అదేవిధంగా వీటిని నివారించడానికి పురుగుమందుల్ని తెగులు మందుల్ని ఎక్కువసార్లు పిచికారి చేయడం వల్ల వాతావరణ కాలుష్యము అదేవిధంగా నీటి కాలుష్యము నేల కాలుష్యము తో పాటుగా పిచికారి చేసే రైతుల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం ఉన్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ ద్వారా వరికి ప్రత్యమ్నాయంగా ఆరుతడి పంటలు అయినటువంటి పప్పు జాతి పంటల సాగును ప్రోత్సహించడం జరుగుతుంది ఇందులో భాగంగా జాతీయ ఆహార భద్రతా పథకం కింద కంది విత్తనాలను అందజేసి ఆ రైతుల క్షేత్రంలో వేసేటువంటి విధానాన్ని స్వయంగా పరిశీలించడం జరిగింది అదేవిధంగా విత్తనం దశ నుంచి పంటకోత వరకు వివిధ దశల్లో రైతుల క్షేత్రాలను సందర్శిస్తూ కంది పంటలో సాగులో చీడపీడల నివారణ పద్ధతుల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆరుతడి పంటల సాగు వల్ల రైతులకు తక్కువ పంట కాలంలో మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంది మరియు పంట మార్పిడి వల్ల చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుంది పంట మార్పిడి వల్ల నేలలో పంటకు మేలు చేసే సూక్ష్మజీవుల మరియు వానపాముల వృద్ధి చెంది పంటలు దిగుబడిలో కీలక పాత్ర పోషిస్తుంది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ తో పాటుగా రైతులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి




పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ పాఠశాలల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జరి రవి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న డి ఎలను పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉద్యోగులకు 010 కింద వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి కాన్షీరాం జాదవ్ పెద్ద శంకరంపేట మండల ఇంచార్జ్ బాధ్యులు సత్య కుమార్ , తపస్ బాధ్యులు లక్ష్మణ్, బేతయ్య, ప్రవీణ్ కుమార్,ఉదయ్, పర్స ప్రవీణ్, గోపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో రాయల్ విద్యార్థుల కీర్తిపతాకం




సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు – 2025 ఫలితాల్లో రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి ప్రతిభ పరాకాష్ఠను ప్రదర్శించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ నుంచి పదో ర్యాంకు వరకు మొత్తం 30 ర్యాంకులు సాధించి, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఎంపీసీ విభాగంలో ఒక విద్యార్థి 470కి 468 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవగా, ఆరుగురు విద్యార్థులు 467 మార్కులతో 2వ, 3వ స్థానాల్లో స్థానం సంపాదించారు. బైపీసీ విభాగంలో ఐదుగురు విద్యార్థులు 440కి 437 మార్కులతో రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకు సాధించారు. సీఈసీ విద్యార్థులు కూడా అద్భుతమైన ఫలితాలతో టాప్ ర్యాంకుల్లో నిలిచారు.

ఈ విజయాలను పురస్కరించుకొని కళాశాల హాలులో "రాష్ట్రస్థాయి ర్యాంకుల ఘన సన్మాన సభ" నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్మీ వెల్ఫేర్ బోర్డు మెంబర్, తెలంగాణ యూత్ అసోసియేషన్సు అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్య కేవలం మార్కులకే పరిమితం కాదని, మనిషిని తీర్చిదిద్దే సాధనం అని అన్నారు.తదుపరి అతిథిగా తపస్విని పరిడి మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయల్ డైరెక్టర్ కృపానిధి పరిడి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, అధ్యాపకుల ప్రేరణ, మరియు సమయోచిత మార్గదర్శకత వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు శ్రీనివాస్, సుభాష్, సరోజిని, నేహా, భీమేష్, అమూల్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ102 సహకార దినోత్సవం



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం లో ప్రతి సంవత్సరం జూలై నెల మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం నిర్వహించబడుతుంది. సహకర ఉద్యమం ఆశయాలు, లక్ష్యాల గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం జరుపుకుంటారు. శనివారం రోజు కొల్చారం మండల కేంద్ర కొల్చారంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో 102వ అంతర్జాతీయ వ్యవసాయ సహకార సంఘ దినోత్సవం సందర్భంగా సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్ జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం వివిధ రకాల చెట్ల మొక్కల్ని నాటారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్ సొసైటీ సీఈవో కృష్ణ సిబ్బంది బిట్ల నరసింహులు పలాట అశోక్ గౌడ్ బిజెపి నాయకులు చింతల యాదగిరి డాక్టర్ బాల్రాజ్ మాజీ సర్పంచ్ ఆశన్న గారికి కిష్టయ్య సార దుర్గయ్య బాలయ్య శంకర్ చింతల శ్రీరామ్ సొసైటీ డైరెక్టర్లు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## యువత క్రీడలవైపు మళ్లాలి.. డ్రగ్స్‌కు కాదు: సీఐ వెంకట రాజా గౌడ్

రామాయంపేట మేజర్ న్యూస్ : యువత డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, క్రీడల వైపు మళ్లాలని రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం రామాయంపేటలోని కళాశాల మైదానంలో 'యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ క్రికెట్ కప్' టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట రాజా గౌడ్ మాట్లాడుతూ, యువతే దేశ భవిష్యత్తు అని, వారిని డ్రగ్స్ బారి నుండి రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడానికి, క్రీడల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. క్రీడలతో మానసిక ఉల్లాసమే కాకుండా, ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చున్నారు. రామాయంపేట తో కామారెడ్డి జిల్లా బస్వాపూర్ జట్ల మధ్య జరిగిన ఈ టోర్నీని 'గ్రేస్ బాల్'తో ప్రారంభించారు. మొత్తం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌గా ఈ టోర్నీ కొనసాగనుంది.



మొదటి మ్యాచ్‌లో బస్వాపూర్‌పై రామాయంపేట జట్టు ఆరు పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కు ఫయీం 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును సీఐ వెంకట రాజా గౌడ్ చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం, ఉమామహేశ్వర్, రామ్ కి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దుబ్బాక శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశనికి హాజరైన : మెదక్ సిద్దిపేట జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మీపతి

దుబ్బాక మేజర్ న్యూస్: జాతీయ పునర్నిర్మాణం జాతీయ భావాలను నింపుతున్న విద్యార్థి పరిషత్ దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ సిద్దిపేట జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మీపతి హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు.అనంతరం సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు.ఇందులో భాగంగా రెండోవ సారి నగర అధ్యక్షులుగా కృష్ణా నూతన నగర కార్యదర్శిగా జేశ్వంత్ ఉపాధ్యక్షులుగా రాజశేఖర్ సంయుక్త కార్యదర్శులుగా కుమార్ అఖిల్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ చరణ్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ శేషాంక్ కళామంచ్ కన్వీనర్ సాయి తేజ హాస్టల్స్ కన్వీనర్ శ్రావణ్ ఖేల్ కన్వీనర్ వంశీ నగర కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్ భారత్ జగదీష్ విష్ణువర్ధన్ లను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫనిందర్ అజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# సేవలోనే సత్కారం: సాహితీ హాస్పిటల్ లో ఘనంగా రక్తదాన శిబిరం

## – జన్మదినాన్ని సేవాకార్యక్రమంగా మలిచిన డైరెక్టర్ సాహితీ రాము



సంగారెడ్డి, జూలై 5 మేజర్ న్యూస్ : సామాజిక బాధ్యతను ముందుకు తీసుకెళ్తూ, సేవా దృక్పథంతో ముందంజ వేసిన సాహితీ హాస్పిటల్ డైరెక్టర్ సాహితీ రాము తన జన్మదినాన్ని వినూత్నంగా రక్తదాన శిబిరంగా నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని సాహితీ హాస్పిటల్ ఆవరణలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విశేషంగా ఆకర్షించింది.

ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.



**ప్రారంభోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ –**

ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి అవసరమైన రక్తాన్ని సమకూర్చడమే కాక, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయి. సాహితీ రాము తన జన్మదినాన్ని ఇలాంటి వినూత్నంగా మలచడం అభినందనీయం" అని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 75 మంది స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొన్నారు. వారిలో యువత, మహిళలు, సామాన్యులు పెద్దఎత్తున ముందుకొచ్చారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు పండ్లు, ఉపహారాలు అందజేసి సత్కరించారు.




**ఈ సందర్భంగా సాహితీ రాము మాట్లాడుతూ:**

"రక్తదానం చేయడం వల్ల అనేకమంది ప్రాణాలు కాపాడబడతాయి. ఇదే నిజమైన పుట్టినరోజు ఉత్సవం. సేవకే ప్రాధాన్యం" అని భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో హాస్పిటల్ సిబ్బందితో పాటు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, స్నేహితులు, స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొని భాగస్వామ్యం చేశారు. హాస్పిటల్ ప్రాంగణం సందడిగా మారింది. రక్తదాతల సహకారంతో ఏర్పాట్లు ప్రొఫెషనల్ స్థాయిలో జరిగాయి.

ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు భక్తులు ఆయన మిత్రులు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రాజకీయాల్లో రిజర్వేషన్ ప్రచారాల హడావిడి ?

## ఆశల పల్లకిలో అభ్యర్థుల

కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీల్లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైన వేళ, అభ్యర్థుల హడావిడి పెరిగింది. ఎన్నికల షెడ్యూల్ వెలువడకముందే, "తామే సర్పంచులమవుతామంటూ" కొంతమంది ఆశావహులు ఊహా ప్రపంచంలోకి వెళ్లి ప్రచారం మొదలుపెట్టారు. ఎవరికి ఏ రిజర్వేషన్ వస్తుందో అధికారికంగా తేలకముందే, కొందరైతే సర్వాధికారం తనకే అనే భ్రమతో అధికారిక కార్యక్రమాల్లో సర్పంచుల్లా వ్యవహరిస్తూ ప్రజల్లో తాము ముందుగానే గెలిచినట్లు మాయ చూపిస్తున్నారు.

**అనుకూల రిజర్వేషన్ లాబీయింగ్?**

కొంతమంది రాజకీయ నేతలు – ముఖ్యంగా ఆర్థికంగా ప్రభావశాలులు – "మీకు రిజర్వేషన్ వస్తే తామే చూడతారు" అనే హామీలతో ఆశావాహులకు భరోసా కలిగిస్తున్నారు. దీనివల్ల స్థానిక రాజకీయం పరస్పర బేరాలు, ఒప్పందాలతో నడుస్తున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదంతా రాజకీ బెటింగ్స్ లా మారుతోంది. ఎవరి రిజర్వేషన్ ఎక్కడ వస్తుందనే అంశంపై గ్రామాల్లో చర్చలు, ఆందోళనలు మొదలయ్యాయి.

కొందరు అభ్యర్థులు తమను తాము ఇప్పటికే ఎన్నికైన సర్పంచుల్లా ప్రవర్తిస్తూ, ప్రభుత్వ అధికారులతో కలిసి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రోటోకాల్ లేకుండా వారిని సత్కరించడం, పత్రికలతో ఫోటో దిగి ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నారు.

**హడావిడి వెనుక అసలు కారణాలు ..రాజకీయ అండదండలు:**

అభ్యర్థుల వెనుక నిలిచే పెద్దల శక్తిని ప్రదర్శించేందుకు ముందుగానే ప్రచార యుద్ధం మొదలైంది.

**ఆర్థిక ప్రయోజనాలు:** పదవిలోకి వచ్చాక అభివృద్ధి పనుల కమీషన్లు, ప్రభుత్వ నిధుల వినియోగంపై ప్రభావం ఉండడంతో భారీగా డబ్బు వెచ్చించి ముందు నుంచే ప్రచారం చేస్తున్నట్టు తెలుస్తోంది.

**నియంత్రిత రిజర్వేషన్ల ఆట:**

రిజర్వేషన్ ప్రక్రియపై అనేక మంది నాయకులు తమ ప్రభావం చూపించే ప్రయత్నం చేస్తుండటం, వ్యవస్థ పట్ల ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇలాంటి ప్రచారాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులుగా ఉండే ఆశావాహులు ప్రజలను మభ్యపెట్టకుండా ఉండేలా స్థానిక అధికారులు, గ్రామీణ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి.

# కుకునూరుపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి,నూతన కార్యవర్గం ఎన్నిక



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి,నూతన కమిటీని సభ్యులు పల్లెపాడు నరసింహులు,దేవి కిరణ్,ఎండి అహ్మద్ పాషా,బోనాల సుదర్శన్,లు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా మండల కమిటీ అధ్యక్షులుగా సందుల స్వామి,ఉపాధ్యక్షుడిగా ఎండి హైమద్ పాషా,కార్యదర్శులుగా కుడికాల శ్రీనివాస్,మహల్లా,కార్యదర్శులుగా చిలివేరి సుకన్య సంయుక్త కార్యదర్శిగా పేర్ల నాగరాజు కోశాధికారిగా లకుడారం నరసింహులు సలహాదారునుగా రుద్రారం రాజు,నాగపురి నర్సింలు, బోడబట్ల మల్లేశం,తుమ్మ చంద్రశేఖర్ తిప్పారం,పాషాను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కమిటీ సభ్యులు అభిప్రాయం మేరకు సంగం అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లగిశెట్టి కనకయ్య, సత్యనారాయణ,సుదర్శన్,దత్తు, నాగరాజు,శ్రీనివాస్ నవీన్,దుబ్బాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : నూతనంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులై, ఈరోజు హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన రాంచందర్ రావు గారిని బీజేపీ రాష్ట్ర నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కొండాపురం జగన్, కోవూరు సంగమేశ్వర్, నర్సారెడ్డి, రవిశంకర్, హనుమంత రెడ్డి, నల్ల నరసింహారెడ్డి, మల్కాపూర్ సాయి, రాజేందర్ రెడ్డి, సాయిరాం, అఖిల్ తదితరులు రాంచందర్ రావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి, బలపర్చే దిశగా ఆయన నాయకత్వంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, నాయకులు చాలువా గౌరవం చేస్తూ జ్ఞాపికను అందించారు.

# కౌడిపల్లి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్‌గా పవన్ భాధ్యతలు స్వీకరణ



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ గా పవన్ శనివారం నాడు పదవి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ పవన్ ను వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ శాలువాతో సన్మానించారు. తను సిద్దిపేట జిల్లా నుండి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గారెడ్డి, మట్ట నీరజ, కృష్ణ గౌడ్, వెల్మకన్న సి ఎస్ సి నిర్వాహకులు విఠల్, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం





రామాయంపేట మేజర్ న్యూస్ : అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా శనివారం రామాయంపేట నిజాంపేట, కల్వకుంట, గ్రామాలలోని సొసైటీ కార్యాలయల వద్ద సొసైటీ చైర్మన్లు బాదే చంద్రం అందే కొండల్ రెడ్డి, బాపురెడ్డి,ల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించి చెట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సొసైటీల ద్వారానే మేలు జరుగుతుందన్నారు. బ్యాంకులలో లోన్ కావాలని తిరిగితే బ్యాంకు అధికారుల సహకారం అంతంత మాత్రాన్నే ఉందని సొసైటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట కల్వకుంట నిజాంపేట సొసైటీ డైరెక్టర్లు సుధాకర్ రెడ్డి ఐలయ్య నర్సింలు అబ్దుల్ అజీజ్, కాస రాజేశం, రేణుక, మైపాల్, బజార్ శ్రీనివాస్ గౌడ్,దుర్గయ్య, సుధాకర్ రెడ్డి,నారా గౌడ్, సీఈఓలు పుట్టి నర్సింలు గోపాల్ రెడ్డి శోభారాణి, కంప్యూటర్ ఆపరేటర్లు, దుర్గారెడ్డి శ్రీనివాస్ రమేష్, మైపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రెసిడెన్షియల్ గురుకులాలల్లో విద్యా, మౌలిక

## సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టిత తనిఖీలు నిర్వహణ కలెక్టర్

- మెరుగైన సౌకర్యాలు కల్పనకు సర్వే రిపోర్ట్ ను ప్రభుత్వానికి నివేదిస్తాం
- కౌడిపల్లి మండలంలో విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





కౌడిపల్లి మేజర్ న్యూస్: విద్యా, మౌలిక సదుపాయాల మెరుగు పరిరక్షణపై ప్రత్యేక దృష్టిత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం నాడు కౌడిపల్లి మండలం తునికి మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను, అలాగే కౌడిపల్లి మండల కేంద్రంలోగల తెలంగాణ రాష్ట్ర గిరిజన బాలికల మినీ గురుకులం, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర అప్ గ్రేడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సంబంధిత ప్రిన్సిపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అన్ని రెసిడెన్షియల్ గురుకులాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా , మౌలిక సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టితో ఈ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. తరగతుల గదుల్లో విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. అలాగే డార్మెటరీలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో నూతన మరుగుదొడ్లు నిర్మించేందుకు టాయిలెట్లు తదితర వసతులపై ఆరా తీశారు.

అవసరమైన అభివృద్ధి పనులపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థుల భద్రత, అభ్యాసం, మౌలిక వసతుల మెరుగుదల కోసం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మెరుగైన సౌకర్యాలు కల్పనకు సర్వే రిపోర్ట్ ను ప్రభుత్వానికి నివేదిస్తాం అని తెలిపారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గదిలో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. "మీరు ఎలా చదువుతున్నారు?", "ఇక్కడ సౌకర్యాలు సరిపోయాయా?", "అధ్యాపకులు పాఠాలు బాగా చెప్తున్నారా?" వంటి ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

మీరు దేశ భవిష్యత్తు మీరు బాగా చదవాలి. ఏ సమస్యైన ధైర్యంగా చెప్పాలని , నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆయా విద్యా సంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.





# 10 ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో రామాయంపేట అభివృద్ధి శూన్యం

- ఎమ్మెల్యే రోహిత్ రావు పై విమర్శ లు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాతారావు

రామాయంపేట మేజర్ న్యూస్ : నియోజకవర్గాన్ని ఎత్తేసి, 12 సంవత్సరాలుగా రామాయంపేట అభివృద్ధికి నోచుకోకుండా చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు హెచ్చరించారు. రామాయంపేట మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తాము కేటాయించిన పనులకే కొబ్బరికాయలు కొడుతున్నారంటూ ఎమ్మెల్యే రోహిత్ రావు పై చేసిన వ్యాఖ్యలను చౌదరి సుప్రభాత్ రావు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గతంలో ఉన్న పనులు, కార్పొరేషన్ పదవులను తొలగించామని, తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో అభివృద్ధి నిధులు తీసుకువచ్చి టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. రామాయంపేట మున్సిపాలిటీకి ఇప్పటికే 18 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని, 40 కోట్ల రూపాయలు కేటాయించి రామాయంపేట ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. 12 సంవత్సరాలు పాలించిన మాజీ ఎమ్మెల్యే తన స్వంత గ్రామం కోనాపూర్ కు కూడా నిధులు కేటాయించలేదని, అభివృద్ధి నిధులు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నిధులు కేటాయించడమే కాదు పనులు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎక్కడా లేనివిధంగా రామాయంపేటకు 220 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో అందరి సహకారంతో రామాయంపేట నియోజకవర్గాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు దేమే యాదగిరి, చిలుక గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి,అల్లాడి వెంకటి, పిట్ల ప్రకాష్, సుంకోజు దామోదర్, దేవుని రాజు, పోచమ్మల గణేష్, రెడ్డి నరేష్, చిలుక



వెంకటి, బొట్ల బాబు, చింతల స్వామి, దాకిస్వామి, బైరం కుమార్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, గులిపర్తి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవన యోజన పథకం కింద 2 లక్షలచెక్కు అందజేత..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సౌడ బాల్ రాజ్,గత నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుడు స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన పథకానికి అర్హుడు కావడంతో బ్యాంక్ సిబ్బంది శనివారం మృతిని భార్య మాదవి,కి ప్రమాద బీమా రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బీమా పథకాలను ఖాతాదారులు సద్వినియం చేసుకోవాలి. ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఇట్టి పథకాలు భరోసా కల్పిస్తాయన్నారు. అనంతరం చెక్కు మంజూరుకు కృషి చేసిన తాజా మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ కు,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ ఏ రవి మనోహర్,అకౌంటెంట్ స్వాతి, ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి మండలం, పోతుల బొగుడ మోడల్ స్కూల్ నుండి త్రిబుల్ ఐటీ సాధించిన నలుగురు విద్యార్థులు





వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలోని పోతులబొగుడ మోడల్ స్కూల్ నుండి 20 24. 25 బ్యాచ్ పదవతరగతి, మండలంలో అత్యధిక మార్కులు పొందిన నలుగురు విద్యార్థులు బాసరలో గల త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ కావడం జరిగిందని ,పాఠశాల ప్రిన్సిపల్, మీనదీన,





తెలియజేసినారు. వారిలో శ్రావ్య. శిల్ప. సోహ. అభిరామ్. పాఠశాల నుండి మంచి మార్కులు సాధించి త్రిబుల్ ఐటీ కి సెలక్షన్ కావడం పట్ల, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదములు తెలిపినారు.

# సత్తా చాటిన టి.ఆర్.టి.యు సి యూనియన్

## ఐఎన్ టి యు సీ పై 119 ఓట్ల తో గెలిచిన టి.ఆర్.టి.యు.సి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లోని హర్ టెక్స్ రబ్బర్ పరిశ్రమ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్ టి యు సి పై టి.ఆర్.టి.యు.సి 119 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. శనివారం పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో టి.ఆర్.టి.యు.సి'కి చెందిన నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ప్రత్యర్థి ఐ.ఎన్.టి.య. సి అభ్యర్థి నరసింహారెడ్డి పై 119 ఓట్ల తో విజయం సాధించారు.ఎన్నికల్లో వి.వరప్రసాద్ రెడ్డికి 337 ఓట్లు రాగా, నరసింహారెడ్డికి 218, బి.ఎం.ఎస్'కి 60 ఓట్లు వచ్చాయి.వి.వరప్రసాద్ రెడ్డి విజయంతో కార్మికులు వజయోత్సవ సంబరాలు జరుపుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం వి.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసమే టి.ఆర్.టి.యు.సి అహర్నిశలు పనిచేస్తుందని ఈ విజయం కార్మికులకు అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో హార్టెక్స్ కంపెనీ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, నాయకులు దిననాథ్, శ్రీమన్నారాయణ, రాజారామ్, జనరల్ సెక్రటరీ లక్కన్ సింగ్, కార్మిక నాయకులు ఉద్యానంద్, ధర్మేందర్ యాదవ్, ఉమాకాంత్, యాదవ్, తీవారీ, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్...
## :పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్ ప్రవీణ్య...



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు మండల పరిధిలోని ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను కలెక్టర్ ప్రవీణ్య శనివారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు ,హాస్టల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, బోధన- విధానాన్ని పై ఆమె పరిశీలించారు. కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ... విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, ఇబ్బందులు పడకుండా, అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. భోజనశాల, వసతి గృహాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, భద్రంగా ఉండేలా పాఠశాల అధ్యాపకులకు ఎప్పటికప్పుడు విద్యార్థులతో మాట్లాడుతూ వారిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని, కష్టపడి చదివి తల్లిదండ్రుల గౌరవాన్ని ,అధ్యాపకుల పేరుని నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రామాయంపేట సాంఘిక సంక్షేమం

✦ డిగ్రీ కళాశాల,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలలను
: అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు.



రామాయంపేట మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని ప్రభుత్వ సంక్షేమ గురుకులాను సందర్శించి.. అక్కడి మౌలిక వసతులపై అదనపు కలెక్టర్ఆరా తీశారు. సాంఘిక, గిరిజన, మైనార్టీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో రికార్డులు , మెనూని పరిశీలించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఉన్నతమైన విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఘాటు కౌంటర్
## - అసెంబ్లీపై సవాళ్ల సందడి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. సాధారణంగా ప్రతిపక్ష నేతలు అసెంబ్లీ సమావేశాలు పెట్టాలని కోరుతారు కానీ, తెలంగాణలో మాత్రం పరిస్థితి రివర్స్‌లో ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "తెలంగాణలో సెకండ్ బెంచ్ లీడర్లు అయిన కేటీఆర్, హరీష్ రావు అసెంబ్లీకి రావాలని కోరడమే కాకుండా, ప్రెస్ క్లబ్‌కు రమ్మని పిలుపులు ఇస్తున్నారు," అని మండిపడ్డారు జగ్గారెడ్డి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల అంశంపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. కానీ, కేటీఆర్ మాత్రం ప్రెస్ మీట్లకు పరిమితమవుతున్నారని ఎద్దేవా చేశారు. "ప్రజలు మిమ్మల్ని ఓట్లు వేసి గెలిపించింది అసెంబ్లీలో ప్రజల సమస్యలపై మాట్లాడమని. ఆ వేదికే సరైన చర్చలకు ఉపయుక్తం. మీరు ఎంత పెద్ద నేతలైనా, ప్రజాస్వామ్యంలో నియమాలు పాటించాల్సిందే," అని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి బీఆర్ఎస్ పాలనలో తమకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశమే ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం విభిన్నంగా వ్యవహరిస్తుందని, ఎలాంటి అంశమైనా చర్చించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. "అసెంబ్లీలోకి రండి, బహిరంగంగా చర్చ చేద్దాం. ప్రజల ముందే అన్ని విషయాలు వెల్లడవుతాయి," అని స్పష్టం చేశారు. ఈ కామెంట్లతో తెలంగాణ రాజకీయాల్లో మరింత రచ్చ రావడం ఖాయంగా కనిపిస్తోంది. నేతలపై కాంగ్రెస్ నేతలు రోజుకో వ్యాఖ్య చేస్తూ రాజకీయ వేడి పెంచుతున్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- 48 మంది లబ్ధిదారులకు 22 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ
: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ : నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది ఆపన్న హస్తంగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన 22 లక్షల 10 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ప్రమోద్ గౌడ్, వెంకటేష్, ఆంజనేయులు, జనార్ధన్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులాల పాఠశాల పరిశీలన
## : కలెక్టర్ రాహుల్ రాజు






కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం లో శనివారం కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, మరియు కళాశాలను తనిఖీ చేశారు . తరగతి గదులు , హాస్టళ్లు , మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన చోట మెరుగు దిద్దుకోవాలని సూచించారు.విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల వివరాలను ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు.

# నర్సారెడ్డిని విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదు

**తమ స్థాయి మంచి మాట్లాడుతున్న బిజెపి నాయకులు మీకు దమ్ముంటే మీ ఎంపీని గజ్వేల్ లో తింపండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి : సర్దార్ ఖాన్**



గజ్వేల్ మేజర్ న్యూస్ :గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మీద అవాకులు చెవాకులు చేస్తే సహించేది లేదని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు ఆదివారం గజ్వేల్ లో కాంగ్రెస్ నాయకులతో కలిసి గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మీద నిన్న గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బిజెపి నాయకులు మాట్లాడుతూ ఏ అర్హతతో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కొబ్బరి కాయలు కొడుతున్నారని అర్థం లేని మాటలు అనడం విడ్డూరంగా ఉన్నదని. బీజేపీ నేత ఎంపీ గా ఉండి గజ్వేల్ కు ఏమి చేశారో చెప్పాలని. డిమాండ్ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నీ విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదని మళ్ళీ. నర్సారెడ్డి మీద విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఒక గొప్ప వరం

## : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



వట్టిపల్లి,సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఒక గొప్ప వరం లాంటిదని రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఈ పథకం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఎంతగానో సహాయ పడుతుందని తెలిపారు అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం పల్లెర్ల రవీందర్ గుప్త

## – లక్ష్మీనృసింహ స్వామి సేవ చేసే భాగ్యం కల్గిన పల్లెర్ల రవీందర్ గుప్త



తూప్రాన్: మేజర్ న్యూస్ : కృషి, సేవ, ధార్మిక, ధర్మం, నీతి, నిజాయితీకి ప్రతిరూపం లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త అలాంటి గొప్ప మహనీయునికినాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా పనిచేసే భాగ్యం కల్గడం ఆయన పూర్వజన్మ సురక్షితంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం నాచగిరి లక్ష్మీనృసింహ స్వామి దేవాలయం వద్ద ప్రమాణ స్వీకారం చేసి సాక్షాత్తు లక్ష్మీనృసింహ స్వామి సేవ చేసే భాగ్యం కల్గిన రవీందర్ గుప్త జీవితం ధన్యం అని ఈ ప్రాంత ప్రజలు, నాయకులు, అభిమానులు, ఆత్మీయులు ఆప్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. పల్లెర్ల రవీందర్ గుప్త కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకునిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన మొదటి సారి గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఐదు ఏళ్ళు విజయవంతంగా పాలన సాగించారు. అనంతరం అంచలంచెలుగా ఎదుగుతూ నూతనంగా ఏర్పడిన తూప్రాన్ మున్సిపల్ 6వ వార్డ్ కౌన్సిలర్ గా ఆయన సతీమణి శ్రీమతి పల్లెర్ల జ్యోతి స్వచ్ఛమైన పరిపాలన కొనసాగించి ప్రజలచే మెప్పు పొందారు. లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు గా కార్యకర్తలను, నాయకులను సమీకరించి పట్టుదలతో పార్టీ పటిష్టతకు విశేష కృషి చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రెండవ యాదాద్రిగా పేరు ప్రతిష్టలు అందుకుంటున్న శ్రీశ్రీశ్రీ నాచగిరి లక్ష్మీనృసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా పదవి బాధ్యతలుస్వీకరించారు,

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## : సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు ,యూ బీ జిల్లా జనరల్ సెక్రెటరీ రాందాస్



కొండాపూర్ మేజర్ న్యూస్: దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి పరిధిలో గల యుబి గోల్కొండ పరిశ్రమ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ...కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద,కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తెచ్చి ఒక శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు లాభం చేయడానికి ఈ కోడ్స్ తెచ్చారని అన్నారు. కార్మిక వర్గానికి యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పని గంటల పెంపు కార్మికులకు భద్రత లేకుండా పోతుందని అన్నారు. కార్మిక వ్యతిరేక ఈ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు కడుతున్న పన్నులతో ప్రజలకు సౌకర్యాలు కల్పించకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్స్ రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జూలై 9న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, రాందాస్,పాండు,వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు

## ఎరువులను, విత్తనాలను అందించడంలో ఘోరంగా విఫలం



మేజర్ న్యూస్, నంగునూర్: ప్రజా ప్రభుత్వం అని పలికే కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేక పోతుందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్ విమర్శించారు. వాన కాలం సీజన్ మొదలై రెండు మాసాలు పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు రైతులకు ఎరువులను, విత్తనాలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాంతంలో రైతులకు వానాకాలం సీజన్ కు సంబంధించి ఎంత మేర ఎరువులు, విత్తనాలు అవసరమో సంబంధిత మంత్రులు అంచనాలు వేయకుండా కాలయాపన చేస్తూ గుడ్డి ఎద్దు చేనులో పడిన చందంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చింది ఎంత.. ఎగొట్టింది ఎంతో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఎరువుల కొరత, విత్తనాల కొరతతో రైతులు ఆగమాగం అవుతున్నారని చెప్పారు. ఒక ఎకరాకు ఒకే యూరియా అందిస్తామని షరతులు విధించడం తగదని, గతంలో అందించిన విధంగానే రైతులకు సరిపడా యూరియాను అందజేయాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డి పై సవాల్ విసరగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ భవన్ కు వచ్చి బట్టలు విప్పి చూపిస్తానని మాట్లాడడం సరైన విధానం కాదని మండిపడ్డారు. ఎమ్మెల్యే హరీశ్ రావు విసిరిన సవాల్ కు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడిన విధానానికి ఎక్కడైనా పొంతన ఉందా అని ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ గవర్నమెంట్ కు చూపించేది చాలా ఉందని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఏదైనా చూపించుకునేది ఉంటే తమ పార్లమెంటు పరిధిలో చూపించుకొమ్మని, ప్రతిపక్ష నాయకులు అడిగినా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బురద జల్లే ప్రయత్నం కాంగ్రెస్ వాళ్ళు మానుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్ష నాయకులు అడిగినా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వంకర మాటలు మాట్లాడడం మానుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డికి హెచ్చరించారు. రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందించే సోయి లేదన్నారు. రైతు ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం పని చేస్తున్నామని చెప్పుకుంటూ రైతుల ఉసురు పోసుకుంటుందని విమర్శించారు .ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ బాగుపడదని హితవు పలికారు.ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్,రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కోల మహేందర్ గౌడ్,బెదురు తిరుపతి, రంగు రాజు గౌడ్, ఉల్లి చిన్న మల్లయ్య, రహీం పాషా,ఐలేని సతీశ్,రాజెల్లయ్య , బీఆర్ఎస్వీ నాయకులు ఆకుబత్తిన రాము,రచ్చ సిద్దు,కొండిల్ల రాజు, దాసరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం సేవలను

## సద్వినియోగం చేసుకోవాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రాథమీక వ్యవసాయ సహకార సంఘం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీఎసిఎస్ ఛైర్మెన్ సిద్ది సంజీవరెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పిఎసిఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన అనంతరం సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. రైతులకు ఎరువులు, తక్కువ వడ్డీకే వ్యవసాయ, ఎలీ లోన్లు, ఇతర వాణిజ్య రుణాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ రవీందర్. డైరెక్టర్ శశింధర్రెడ్డి, సిబ్బంది సాయిరెడ్డి తదితరులున్నారు.

# ఉత్సవాలకు ముస్తాబవుతున్న విఠలేశ్వర ఆలయం

## -నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : స్వస్తి శ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశాడశుద్ధ తొలి ఏకాదశి ఈనెల 6 నుంచి జులై 10 వరకు విఠలేశ్వర ఆలయంలో ఆషాడమాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎ విఠలేశ్వర దేవస్థానం సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా విఠలేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలకు విఠలేశ్వర ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఈనెల 6న తొలి ఏకాదశి సందర్భంగా రుక్మిణి విఠలేశ్వర స్వామికి అభిషేకాలు, సాయంత్రం పల్లకి సేవ జరుపనున్నామని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 7న స్వామి వారికి అభిషేకాలు, హవనం ఎదుర్కోలు. జులై 8న ఉదయం 10.30 నిమిషాలకు రుక్మిణీ విఠలేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవం, అన్నదానం, సాయంత్రం పల్లకిసేవ ఊరేగింపు, నిర్వహిస్తామన్నారు. జులై 9 న అభిషేకాలు, భజనలు, సామూహిక కుంకుమార్చనలు. పల్లకిసేవ, రథోత్సవం, పల్లకిసేవ, జులై 10న సామూహిక కుంకుమార్చనలు, గోపాల కాలువలు,, పల్లకీసేవ, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయకమిటీ సభ్యులు కోరుతున్నారు.

# నిషేధిత అల్ఫాజోలం పట్టివేత



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉత్తులూర్ గ్రామ శివారులో భానుగోని గోపాల్ గౌడ్ వద్ద నుండి నిషేధిత అల్ప్రాజోలంను పోలీసులు శనివారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. ఎస్.ఐ.ప్రవీణ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉత్తులూర్ శివారులో గోపాల్ గౌడ్ అనుమానాస్పదంగా కనిపించడంతో అతడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో కల్లులో కలిపే నిషేధిత అల్ప్రజోలం 38 గ్రాముల ప్యాకెట్, 11 గ్రాముల ప్యాకెట్లు లభ్యమయ్యాయి. దీంతో అతడిని అదుపులోనికి తీసుకొని పోలీసేస్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్ పిలుపు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో శనివారం ఏఐటీయూసీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు,రైతులపై దాడి మొదలు పెట్టారని కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టులను తీసుకువచ్చి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పనంగా అప్పజెబుతున్నారని కార్మిక సమస్యలు పరిష్కరించడం ఇష్టంలేని కేంద్ర ప్రభుత్వం కార్మికులు,రైతులపై సామాన్య ప్రజలపై కన్నెర్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలు రాజ్యాంగ విరుద్ధమని మేడే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కాదని 12 గంటల పని దినాన్ని అమల్లోకి తేవాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఏడుగురితో యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును హరించి యూనియన్ ఏర్పాటును అడ్డుకుంటున్నారని గతంలో సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం నెలకు 26,000 రూపాయలు ఇవ్వాలని తీర్పు చెప్పిందని అయినా కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా టెలికం,రైల్వే,ఎల్ఐసి సంస్థల్లో పోస్టల్ డిపార్ట్మెంటులను ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వ పరం చేయాలన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను కట్టడి చేయాలని సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని నిత్యవసర వస్తువు కొనాలన్నా విపరీతంగా ధరలు పెరిగాయని ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. రైతుల హక్కులకై తాము పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల మల్లేశం,తవసుపల్లి బిక్షపతి, భవన నిర్మాణ రంగ అధ్యక్షులు బెక్కంటి సంపత్,కార్యదర్శి శివలింగ కృష్ణ,జిల్లా నాయకులు ఐలయ్య,అంజనేయులు,రాజు,శీను తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఇష్టా ఫ్రెషర్స్ డే వేడుకలు

## ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





పటాన్ చెరు మేజర్ న్యూస్.....ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల బీరంగూడ బ్రాంచ్ ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం కిష్టారెడ్డి పేట్ లో ఎస్ ఎల్ వి కన్వెన్షన్ సెంటర్లో ఇష్టా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ వి.ప్రేమ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ పి హెచ్ డి స్కాలర్, సివిల్స్ ఫ్యాకల్టీ డాక్టర్ అలీ, జీ.వెంకటేష్, విద్యాసంస్థల హెచ్ ఓ డి అవినాష్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలీ విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్మీడియట్ దశలోనే ఒక మంచి గోల్ పెట్టుకుని కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు మీదనే దృష్టి పెట్టాలని అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. జి.వెంకటేష్ మాట్లాడుతూ యువత చేతిలోనే భారతదేశ భవిష్యత్తు ఉందని,విద్యార్థులు ఈ దశలో సక్సెస్ కావడానికి ఒక మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట, విద్యా సంస్థల డైరెక్టర్ కె.వినోద్ కుమార్ మాట్లాడుతూ కొత్త , పాత విద్యార్థులకు మధ్య స్నేహభావాలు రూపొందించుకోవడంలో ఫ్రెషర్స్ డే చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ జె.తులసి, వైస్ ప్రిన్సిపల్ పి. పవన్,పటేల్ గూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ పి.దీప,వైస్ ప్రిన్సిపల్ రాధా,సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపల్ డాక్టర్ రవికిరణ్ రెడ్డి, ఇష్టా ఐఏఎస్ అకాడమీ పటాన్ చెరు బ్రాంచ్ హెడ్ మాధవి , ఇష్టా విద్యాసంస్థల ఫిజికల్ డైరెక్టర్ డి.రమేష్ , విద్యాసంస్థల అడ్మిన్ జె.వినోద్ కుమార్,వర్ష,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాదరణ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం ఖానాపూర్ (బి) గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగారం మనుమరాలి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి శనివారం హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ నాయకులు మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి మాజీ ఎంపీటీసీ మన్నే కృష్ణ. రాధాకిషన్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ బాలరాం పరుశరామ్ అర్జున్ శ్రీకాంత్ రెడ్డి రాధాకిషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాదరణ కార్యక్రమంలో

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం ఖానాపూర్ (బి) గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగారం మనుమరాలి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి శనివారం హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్లు దేవయ్య ఈశ్వర్, సంగయ్య నాయకులు భాగయ్య రాములు, విటల్ తదితరులు పాల్గొన్నారు.



# బస్తీ దర్శన్ కార్యక్రమం







రామచంద్రపురం మేజర్ న్యూస్ : సాయి నగర్ కాలనీ లో ఎస్ఎస్ పవన్,మల్లికార్జున్,రాంకీ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి,జిహెచ్ఎంసి శానిటేషన్,ఇంజనీరింగ్ ఈఈ సురేష్,డిఈ నరేందర్,ఎలక్ట్రిసిటీ ఏఈ రాజేష్,జలమండలి,స్ట్రీట్ లైట్స్,రాంకీ విభాగ అధికారులు,సిబ్బంది తో కలిసి బస్తీలో పర్యటించి కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలు అనగా నూతన ట్రాన్స్ఫార్మర్,స్ట్రీట్ పోల్స్,కాలనీ లో ఉన్న నాలా చుట్టూ రిటైనింగ్ వాల్ మరియు ఇతర ఇతర సమస్యలు గురించి పర్యటించి,అలాగే రోడ్ నంబర్ 5 లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ కావాలి అని కోరగా త్వరలోనే నిధులు మంజూరు చేయించి వేయిస్తా అని హామీ ఇచ్చిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు తెలిపారు. అలాగే భారత్ పెట్రోల్ పంప్ వద్ద గుంతలమయం అయ్యాయి అని,మెయిన్ రోడ్ నుంచి కాలనీ రోడ్ వరకు రాంప్ కావాలి అని కోరడం జరిగింది. వారితో సిఎం మల్లేష్,రవికిరణ్ గౌడ్,అప్పల భాస్కర్,పండరి,ప్రీతి గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,రాజు,కుమ్మరి మనయ్య,నారాయణ, శోభ,అనిల్,కిషోర్,విజయ్,పవన్,నర్సి రెడ్డి తదితరులు.

# కేంద్రీయ విద్యాలయంలో దరఖాస్తులకు ఆహ్వానం


సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 7,9,10వ తరగతి చదవడానికి ఆసక్తిగా ఉన్న విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేంద్రీయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ఒక పత్రికా ప్రకటనలో వివరాలు వెల్లడించారు. 2025,26 విద్యా సంవత్సరానికి గాను ఇప్పటివరకు 158 అడ్మిషన్లు పూర్తి చేసామని ఇంకా 13 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. తరగతుల వారిగా 7వ తరగతికి మూడు సీట్లు,9వ తరగతికి మూడు సీట్లు,10వ తరగతికి ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 10వ తేదీ లోపు ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# తొలిఏకాదశి

శాంతాకారం భుజగశయనం,
పద్మనాభం, సురేశం
విశ్వాకారం, గగన సదృశం
మేఘవర్ణం శుభాంగం
లక్ష్మీకాంతం, కమలనయనం యోగి
హృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం, భవభయహరం
సర్వలోకైక నాథం.



అని విష్ణుస్తోత్రం గావించుకుని 'తొలిఏకాదశి' ని గూర్చి సమీక్షగా తెలుసుకుందాం! ప్రతీసంవత్సరం ఆషాడ శుద్ధ ఏకాదశిని 'తొలిఏకాదశి' గా అంటారు. ఎందుచేతనంటే! పూర్వకాలమందు ఈ తోలిఏకాదశితోనే, సంవత్సర ప్రారంభంగా కూడ చూచేవారట! ఈ రోజును 'శయన ఏకాదశి' అనికూడా పిలుస్తారు ఎందువల్లననగాబీ శ్రీమహావిష్ణువు ఆరోజునుండి కార్తీకశుద్ధ ఏకాదశి వరకు యోగనిద్రలో ఉంటాడని, నాటినుండి శ్రీహరిభక్తులు కామక్రోధాధులు వర్జించి ప్రయాణాలు చేయకుండా ఒకేచోట ఉండి శ్రీహరిని అర్చిస్తూ తిరిగి కార్తీకశుద్ధ ఏకాదశి 'ఉత్థాన ఏకాదశి' వరకు ఆనాలుగు మాసములు చాతుర్మాస్య వ్రతం చేయుట కూడా మన భారతీయ సంప్రదాయములలో ఒకటి. ఆరోజు 'శ్రీహరి' శేషతల్పం పైనుండి మేల్కొంటాడు. ఈ చాతుర్మాస్య దీక్షను సన్యాసులు మాత్రమేకాదు. సంసారులు, వయో, లింగబేధము లేకుండా భక్తులందరూ దీనిని ఆచరిస్తూ ఉంటారు. ఈ 'తొలి ఏకాదశి' నాడు "గోపద్మ వ్రతం" చేయుట ఎంతో విశిష్టమైనదిగా చెప్తారు. ఇంతకీ గోవును పూజించుటలో గల ఆంతర్యమేమిటో కూడా ఈ సందర్భంగా కొద్దిగా తెలుసుకుందాం! ఈ గోమాత పూర్తిగా విరాట్ పురుషుని రూపంతో పోల్చబడింది. గోవునకు ముఖమునందు వేదాలు, కొమ్మలయందు హరిహరులు, కొమ్ముల చివర ఇంద్రుడు, లలాటమున ఈశ్వరుడు, కర్ణములందు అశ్వనీదేవతలు నేత్రములందు సూర్యచంద్రులు, దంతములయందు గరుడుడు, జిహ్వాయందు సరస్వతి, ఉదరమునందు స్కందుడు, రోమకూపములందు ఋషులు, పూర్వభాగమునందు యముడు, పశ్చిమ భాగమునందు అగ్ని, దక్షిణభాగమున వరుణ కుబేరులు, వామభాగము నందు యక్షులు, ముఖమునందు గంధర్వులు, నాసాగ్రమందు పన్నగలు, అపానంబున సరస్వతి, గంగాతీర్థంబులు, గోమయంబున లక్ష్మీ, పాదాగ్రంబున ఖేచరులును, అంబా అంటూ అరచే అరుపులో ప్రజాపతి, స్థనములందు చతుస్సాగరములు ఉన్నట్లుగా వర్ణింపబడెను. కావున గోవును పూజిస్తే! సమస్త దేవతలను పూజించి నట్లేనని, సమస్త తీర్థములలో పుణ్యస్నానంచేసిన పుణ్యఫలం లభిస్తుందని 'గోమాతకు' ఇంత పూజ్యస్తానమిస్తూ, అధర్వణ వేదంలో బ్రహ్మాండపురాణంలో, మాహాభారతంలో, పద్మపురాణంలో ఇలా ఎన్నో గాధలు ఉన్నాయి. అట్టి గోమాత నివశించే గోశాలను ఈ 'తొలిఏకాదశి' దినమందు మరింతగా శుభ్రముచేసి అలికి ముత్యాల ముగ్గులతో రంగవల్లికలను తీర్చిదిద్ది గోశాల మధ్యభాగమందు బియ్యపు పిండితో ముప్పైమూడు పద్మాల ముగ్గులు పెట్టి, శ్రీమహాలక్ష్మీ సమేత శ్రీమహావిష్ణువు ప్రతిమను ఆపద్మములపైనుంచి, వారిని విధివిధానంగా పూజించి, పద్మానికి ఒక్కొక్క "అప్పడాన్ని" వాటిపై ఉంచి ఆ అప్పడాలను వాయనాలను, దక్షిణ తాంబూలాదులలో బ్రాహ్మణుని సంతుష్టుని గావించి, గోమాతను పూజించువార్కి సకలలాభీష్టములు తప్పక నెరవేరుతాయని చెప్పబడినది. అలా, గోపద్మవ్రతం చెయ్యాలి. ఇంత పుణ్యప్రదమైన తొలిఏకాదశి పర్వదినం శుభప్రదముగా జరుపుకుని పునీతులౌదాము.



## సిగాచి బాధితులకు సిఐటీయు ఆర్థిక భరోసా

- గల్లంతైన11 కుటుంబాలకు ₹. 5 వేల చొప్పున సాయం
- పరిశ్రమల నిర్వహణలో జరుగుతున్న లోపాలపై తనిఖీలు చేపట్టాలి
- బాధితులకు అండగా ఉంటాము సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



పటాన్ చెరు మేజర్ న్యూస్... సిగాచి పరిశ్రమలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో బాధితులైన వారి కుటుంబాలకు సంగారెడ్డి జిల్లా సిఐటియు అనుబంధ యూనియన్లు ఆర్థిక సహాయం అందజేసి మేమున్నామంటూ భరోసా కల్పించింది. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకు ఆనవాళ్లు లభించకుండా గల్లంతైన 11 మంది కార్మికుల కుటుంబాలకు సంబంధించిన వాళ్ల కు దిక్కులేని పరిస్థితి లో ఉన్నారు. కనీసం చేతి ఖర్చులకూ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నందున సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సారాధ్యంలో వివిధ పరిశ్రమల యూనియన్స్ సహకారం తో ఒక్కో కుటుంబానికి ₹. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. శనివారం పాశమైలారం ఐలా భవన్ వద్ద బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరామర్శించారు..

ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కార్మికుల్ని ఆదుకోవాలని సదుద్దేశంతో ఆనవాళ్లు లభించని కార్మికుల కుటుంబాలకు సిఐటియు యూనియన్ శాండ్విక్ పరిశ్రమ నుంచి 20000, తోషిబా పరిశ్రమ యూనియన్ నుండి 15,000, సిబిఎల్ పరిశ్రమ యూనియన్ నుంచి 10000, కిర్బీ పరిశ్రమ యూనియన్ నుంచి 10000 వేల చొప్పున మొత్తం ₹.55000 ఆర్థిక సహాయాన్ని కార్మికుల కుటుంబాల సభ్యులకు అందించడం జరిగిందన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 50 మంది వరకు మరణించడం చాలా విశాధాకరమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం లాభాపేక్ష కోసం అను స్కిల్డ్ కార్మికులతో పని చేయించడంతోపాటు కాలం తీరున రియాక్టర్లు ఇతర పరికరాలను వాడడం వల్లే పరిశ్రమల్లో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమల నిర్వహణలో జరుగుతున్న లోపాలపై తనిఖీలు చేయకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు చేయడం వలన పెట్టుబడిదారుల ఇష్టారాజ్యంగా మారిందని ఆయన దిగబెట్టారు. ఫ్యాక్టరీలను తనిఖీ చేయాల్సిన అధికారాలను తగ్గించడం వల్ల యజమానులకు మారిందన్నారు. రాష్ట్రంలో అనేక పరిశ్రమల్లో డ్రైవర్లు రియాక్టర్లు పేలి సంభవించిన ప్రమాదాల్లో కార్మికులు పిట్టల్లాగా బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలోనే భూపాల్ గ్యాస్ ప్రమాదం తర్వాత ఇంత ప్రాణం నష్టం జరిగినా సంఘటన కేవలం సిగాచి పరిశ్రమదేనని గుర్తు చేశారు. ప్రజల కుటుంబాలను ఆదుకోవడంలో యాజమాన్యం చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు ఇప్పటివరకు ఆచూకీ లభించని కుటుంబాలు ఐదు రోజులుగా పరిశ్రమ చుట్టూ పడిగాపులు కాస్తున్న వారిని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి, బాగారెడ్డి తోషిబా యూనియన్ ప్రధాన కార్యదర్శి అనంత రావు, యూనియన్ల నాయకులు మనోహర్ ప్రసన్న సురేష్ విట్టల్ సంతోష్ మదన్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి క్షేత్ర అభివృద్ధికి... కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం

**సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తాం**
**భక్తుల సౌకర్యాల కల్పనలో పాలకమండలి సభ్యులు నిమగ్నం కావాలి**
**డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్ మేజర్ న్యూస్ : నిర్లక్ష్యానికి గురైన నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ ఆలయ పాలక మండలి సన్మాన, అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరిట నాచగిరి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు పలుమార్లు ప్రకటించగా, అది కార్యరూపం దాల్చలేదని స్పష్టం చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి యాదాద్రి తరహాలో నాచగిరి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాలకమండలి చైర్మన్ రవీందర్ గుప్త నేతృత్వంలోని పాలక మండలి సభ్యులు భక్తుల సౌకర్యాలు కల్పనలో నిమగ్నం కావాలని కోరారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్లు భూమ్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ కృషితోపాటు దాతల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. దినదినాభివృద్ధి చెందాల్సిన ఈ ఆలయం పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు తీర్చిదిద్దే బాధ్యత పాలకమండలిపై ఉందని అన్నారు. నాచగిరి క్షేత్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్ది కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, సంపూర్ణ సహకారం అందించిన నర్సారెడ్డికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, పాలక మండలి సభ్యులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త,దేశపతి ఉషశ్రీ,, గాలి కిష్టయ్య, కర్రె పద్మ, సురేందర్ రెడ్డి, తిరుమల రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, చందా నాగరాజు గుప్త, ఎక్స్అఫీషియా సభ్యులు జగన్నాథ ఆచార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నాచగిరి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మాజీ జడ్పిటిసిలు ప్రభుదాస్ గౌడ్, భాస్కర్ రెడ్డి, నేతలు వేమారెడ్డి, విద్యాకుమార్, మాధవరావు, శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, నవీన్ గుప్త, వెంకటయ్య గుప్త, నంగునూరి సత్యనారాయణ గుప్త, సిద్ది బిక్షపతి గుప్త, రంగయ్య గుప్త, విశ్వనాథ%శీ% గుప్త తదితరులు పాల్గొన్నారు.